www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | బుధవారం 17, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 206 | పేజీలు: 08 | వెల: 5/

నాగారం భూములపై హైకోర్టు తీర్పునే

## సమర్థించిన సుప్రీంకోర్టు

- పిటిషన్‌ను ప్రాథమిక దశలోనే కొట్టివేత
- బిర్ల మల్లేష్‌కు చుక్కెదురు



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): నాగారం భూముల వివాదానికి సంబంధించి బిర్ల మల్లేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రాథమిక దశలోనే కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థిం చింది. నాగారం ప్రాంతంలోని భూములను భూధాన్ ల్యాండ్స్‌గా పేర్కొంటూ, ఐఏఎస్ మరియు ఐపీఎస్ అధికారులు కొనుగోలు చేసిన భూములపై బిర్ల మల్లేష్ వివాదం సృష్టించారు. ఈ నేపథ్యంలో మల్లేష్ ముందుగా హైకోర్టును ఆశ్రయించగా, ఐఏఎస్-ఐపీఎస్

మిగతా 2లో..




## భారత్‌కు క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితం

ఢిల్లీ, డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య): ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని భయపెడుతున్న మహమ్మారి క్యాన్సర్. ఈ వ్యాధి పేరు వింటేనే సామాన్యుడి గుండెల్లో రైళ్లు పరిగెడు తాయి. వైద్య రంగం ఎంత అభివృద్ధి చెందినా, క్యాన్సర్ కు కచ్చితమైన, శాశ్వతమైన పరిష్కారం లేదా వ్యాక్సిన్ ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే, ఈ పరిస్థితులను మార్చేస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక సంచలన ప్రకటన చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది గనుక నిజమైతే, వైద్య చరిత్రలోనే ఇది ఒక సువర్ణ

మిగతా 2లో..





విద్యాభివృద్ధి రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం నుంచి

## మినహాయింపు ఇవ్వండి

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- ముఖ్యమంత్రి విద్యా రంగంపై పెడుతున్న శ్రద్ధకు కేంద్ర మంత్రి ప్రశంసలు

ఢిల్లీ,డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ విద్యా రంగాభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల (YIIRS) ప్రాధాన్యతను కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. 5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో YIIRSలో 2,560మంది విద్యార్థులు ఉంటారని, మొత్తంగా 105 పాఠశాలతో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని సీఎం వివరించారు. YIIRSలు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యా హబ్‌లుగా ఉండడంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం తెలియజేశారు. అత్యాధునిక వసతులు, లేబొరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.

మొత్తంగా రాష్ట్రంలో విద్యా రంగం సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించినున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (SPC) ఏర్పాటు చేయాదల్చామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. విద్యా రంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు... తెలంగాణలో విద్యా రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. YIIRS మోడల్ బాగుందన్న కేంద్ర మంత్రి SPCకి సంబం ధించిన వివరాలను అందజేయాలని సూచిం చారు.

సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## భేష్ రేవంత్!

- సీఎం రేవంత్‌కు సోనియా ప్రశంస
- గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపై అభినందన
- సోనియా గాంధీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ: తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను సోనియా గాంధీకి అందజేసిన సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ నేత సోనియాగాంధీ అభినందించారు.ఈ సందర్భంగా తెలంగాణలో డిసెంబర్ 8,9 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ను సోనియా గాంధీకి ముఖ్యమంత్రి వివరించారు. ప్రజా పాలనలో రెండేళ్లుగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సోనియా గాంధీకివివరించారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టిని అభినందించిన సోనియా గాంధీ.. ప్రజా సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలపై మరింత దృష్టి సారించాలని సీఎంకు సూచించారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.






ఉపాధి హామీ పథకానికి

## ఉరి తాడు

- కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర
- మంత్రి పొన్నం ప్రభాకర్


హైదరాబాద్,డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య): ఉపాధి హామీ చట్టం పేరు మార్చి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఉరి తాడు పెడుతున్నారు. ఉపాధి హామీ చట్టంలో మీరు తెస్తున్న సంస్కరణలు గొప్పవి అయితే రాష్ట్ర ప్రభుత్వాలతో ఎందుకు చర్చించలేదు? పార్లమెంట్‌లో హడావిడిగా బిల్లులు ఎందుకు తెస్తున్నారు? తక్షణమే బిల్లును ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే ఉపాధి హామీ కి కుంటిసాకులు చెప్తూ నిధుల్లో కోతలు విధిస్తున్నారు.గాంధీ పేరు మార్చి, గాంధీని అవమాన పరుస్తున్నారు. ఇప్పటికే మీకు గాడ్సే వారసులుగా పేరు ఉంది. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ ఉపాధి కల్పించింది.ఉపాధి హామీ కాంగ్రెస్ పార్టీ బ్రెయిన్ చైల్డ్ కాబట్టి దానిని చంపే కుట్ర జరుగుతుంది. ఒక చట్టాన్ని మార్పు చేర్పులు చేస్తున్నప్పుడు రాష్ట్రాలతో చర్చించాలి కదా?

మిగతా 2లో..

## నియోజకవర్గాల పునర్విభజన పక్కా!

- వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందే నియోజకవర్గాల పునర్విభజన

ఢిల్లీ,డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య): దేశంలో నియోజకవర్గాల పునర్విభజన పక్కాగా ఉంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. అది కూడా వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని స్పష్టం చేశారు. . ఇంకా



స్పష్టంగా చెప్పాలంటే.. డీ లిమిటేషన్ తరు వాతనే సార్వత్రిక ఎన్నికలు ఉంటా యన్న మాట. తనను కలిసిన పలు రాష్ట్రాల ఎంపీలతో అమిత్ షా ఈవిషయం చెప్పారు. జనగణన నిర్దేశిత సమయానికే పూర్తవు తుందని అమిత్ షా అన్నారు.జనగణన రెండు దశలలో పూర్తి కానుంది. నియోజకవర్గాల పునర్విభజనపై ఇప్పటికే కసరత్తు ప్రారంభమైందని అధికార వర్గాలు చెబుతున్నాయి. డీలిమిటేషన్లో ఎస్సి ,ఎస్టీలకు రిజర్వేషన్లతోపాటు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇక పోతే 2027 నాటికి జనాభా లెక్కల సేకరణ పూర్త వుతుందనీ, ఆ వెంటనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మొదలౌతుందనీ అమిత్ షా స్పష్టం చేశారు.

హైదరాబాద్‌కు ఐఐఎం

## మంజూరు చేయండి

- కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయండి
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ: హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌మేనేజ్‌మెంట్(ఐఐఎం) మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు.

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎం లు



ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు

మిగతా 2లో..



## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

- ఎంఐఎం-బీజేపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం
- గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు
- కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన

హైదరాబాద్ (వార్తా వేదిక సూర్య): జిహెచ్‌ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డుల పునర్విభజన అంశంపై చర్చ కొనసాగింది. జీహెచ్‌ఎంసీ పరి ధిలో ఇటీవల

మిగతా 2లో..

## గీతం వర్శిటీ పెండింగ్ కరెంటు బిల్లు 118 కోట్లు!

- 17 ఏళ్ల నుంచి చెల్లించని గీతం డీమ్డ్ యూనివర్శిటీ
- గీతం వైఖరిపై హైకోర్టు జడ్జి ఆశ్చర్యం
- గీతం వర్శిటీకి ఆ వెసులుబాటు ఎందుకని ప్రశ్న
- వెయ్యి రూపాయలు కట్టకపోతేనే కరెంట్ కట్ చేస్తారు కదా?
- మరి 118 కోట్లు కట్టకపోతే ఏం చేస్తున్నారు?
- విద్యుత్ శాఖ అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం




2 లో..

## ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్‌లో పెట్టండి

- పంచాయతీ నిధులు.. ఇందిరమ్మ ఇండ్లు మీ అబ్బ సొత్తు కాదు
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలది అధికార మదం
- సర్పంచుల నిధులు రాజ్యాంగబద్ధమైన హక్కు.. ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కాదు.
- కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడంలేదు
- ప్రజల సొమ్ములకు దర్మకర్తలు మాత్రమే
- యూరియా కోసం రైతుల ముష్టి యుద్ధాలు.. లైన్లు కనపడకుండా ఉండేందుకే 'యాప్' డ్రామా.
- సర్పంచ్‌లు కనీసం రెండేళ్లు రానున్న బీఆర్ఎస్‌ప్రభుత్వంలో పనిచేస్తారు
- అప్పుడు గ్రామాలు మరోసారి అభివృద్ధి చేసుకుందాం
- తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ సర్పంచులకు ఘన సన్మానం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2 లో..

జాతీయ చింతన్‌కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని

## ఆహ్వానించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

- ప్రధాన రంగాల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం,సమాలోచనలు వంటి కీలక అంశాలు చర్చిద్దామని మంత్రి కోమటి రెడ్డికి ఆహ్వానం
- ఇంటిగ్రేటెడ్ కనెక్టివిటీ ప్లానింగ్ - రీజినల్ మాస్టర్ ప్లాన్,రోడ్ నెట్వర్క్ అభివృద్ధి,ప్రాజెక్ట్ అంచనా,పెట్టుబడుల విధానం పై చర్చిద్దామని ఆహ్వాన లేఖలో పేర్కొన్న గడ్కరీ
- ఈ నెల 19,20వ తేదీల్లో ఢిల్లీ వేదికగా జరగనున్న చింతన్ శిబిరం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆహ్వానం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఫెడరలిజం భావం పెంపొందిస్తుందన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో పనిచేసేందుకు సుముఖంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక వేదికల మీద చెప్పారని గుర్తు చేసిన మంత్రి

హైదరాబాద్,డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య): కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ చింతన్ శిబిరం-2025కు ఆహ్వానించినం దుకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్ 19-20 తేదీల్లో న్యూఢిల్లీ, యశోభూమి వేదికగా నిర్వహించ



నున్న ఈ చింతన్ శిబిరం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొ న్నారు. రహదారి మౌలిక వసతుల అభివృద్ధి, భూసేకరణలో డిజిటలైజే షన్, స్మార్ట్ రోడ్లు, రోడ్డు భద్రత, నాణ్యత ప్రమాణాల పెంపు వంటి అంశాలపై జరగనున్న చర్చలు రాష్ట్రాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు కనెక్టివిటీ, హైవే అభివృద్ధి,రోడ్డు భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సన్నిహితంగా కలిసి పనిచేస్తామని మంత్రి స్పష్టం చేశారు. జాతీయ చింతన్ శిబిరంలో తెలంగాణ రాష్ట్రం చురుకైన పాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అనుభ వాలు మరియు ఉత్తమ విధానాలను ఈ వేదికపై పంచుకుంటామని తెలి పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజన్ 2047 తెలంగాణ రైసింగ్ నినాదంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని,ఇటీవల నిర్వ హించిన గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ రాష్ట్ర

మిగతా 2లో..



హైదరాబాద్ నుండే ఆస్ట్రేలియా వెళ్లిన

## ఉగ్రవాది సాజిద్!

- సిడ్నీలో కాల్చివేసిన ఉగ్రవాదికి భారత్ పాస్ పోర్ట్!

హైదరాబాద్,డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య): సిడ్నీలోని బోండి బీచ్‌లో 16 మంది ప్రాణాలను బలిగొన్న దాడికి కారణమైన ఇద్దరు అనుమానితులు గత నెలలో ఫిలిప్పీన్స్‌కు ప్రయాణించారని, అక్కడని భద్రతా దళాలు కాల్చివేసిన సాజిద్ అక్రమ్ (50) భారతీయ పాస్‌పోర్ట్‌ను తీసుకెళ్లారని తేలింది. ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రకారం, బోండి బీచ్‌లో సామూహిక కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులు నవంబర్‌లో ఎక్కువ కాలం ఫిలిప్పీన్స్‌కు ప్రయాణించారు.

కాల్పులకు తెగబడ్డ ఉగ్రవాది సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లుగా ఆస్ట్రేలియా పోలీసులు గుర్తించారు. అతని దగ్గర హైదరాబాద్ పాస్‌పోర్టు లభ్యమైంది. ఈ నేపథ్యంలో సాజిద్ అక్రమ్ గురించి కీలక విషయాలను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# గీతం వర్శిటీ పెండింగ్ కరెంటు బిల్లు 118 కోట్లు!

- 17 ఏళ్ల నుంచి చెల్లించని గీతం డీమ్డ్ యూనివర్శిటీ
- గీతం వైఖరిపై హైకోర్టు జడ్జి ఆశ్చర్యం
- గీతం వర్శిటీకి ఆ వెసులుబాటు ఎందుకని ప్రశ్న
- వెయ్యి రూపాయలు కట్టకపోతేనే కరెంట్ కట్ చేస్తారు కదా?
- మరి 118 కోట్లు కట్టకపోతే ఏం చేస్తున్నారు?
- విద్యుత్ శాఖ అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం




**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** విద్యుత్ బకాయిలు చెల్లించకపోతే ఇంట్లో సామాన్లు బయటకు విసిరేయడం.. ఇళ్లకు తాళాలు వేయడం.. కొన్ని గ్రామాల్లో అయితే మొండి బకాయిదారుల పేర్లు బహిరంగంగా ప్రకటిస్తూ డప్పు వేయడం.. పత్రికా ప్రకటలు ఇవ్వడం.. వారి కరెంట్ మీటర్లు కట్ చేసే దృశ్యాలు తరచూ పత్రికలు, చానెళ్లలో చూస్తుంటాం. మంచిదే. ఎందుకంటే నష్టాల్లో ఉండే విద్యుత్‌శాఖకు, మొండి బాకీ వసూళ్లు కీలకమైన సమస్య. దానికోసం బకాయిదారుల దుంపతెంచడమే కాదు. వాళ్ల పరువు కూడా తీసేందుకు విద్యుత్ శాఖ అధికారులు వెనుకాడరు. మరి పదిమంది ముందు మీ బకాయిలు ఎప్పుడు తీరుస్తారని, కరెంట్ కనెక్షన్ కట్ చేస్తే ఎవరికయినా నామర్దానే కదా?

మరి అదే చిత్తశుద్ధి.. అదే లక్ష్యం.. అదే దూకుడు.. వందల కోట్లకు పడగలెత్తిన బడా బాబులకూ వర్తింప చేయాలి కదా? బడా సంస్థలపైనా అదే పద్ధతిలో చర్యల కొరడా ఝుళిపించాలి కదా? అసలు పదివేల రూపాయల బిల్లు పెండింగ్‌లో ఉంటేనే ఇంటికొచ్చి, నానా గత్తర చేసి.. చెప్పాపెట్టకుండా కనెక్షన్ కట్ చేయడంలో నిర్దయగా వ్యవహరించే విద్యుత్ శాఖ అధికారులు.. 2008 నాటి నుంచి అక్షరాలా 118 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లు చెల్లించకపోయినా, చాలా దయ.. విశాల హృదయంతో వ్యవహరిస్తారని ఎవరైనా ఊహిస్తారా? లేదు కదా?

అసలు అలాంటి దయతలచే లక్షణమే విద్యుత్ శాఖకు లేదనుకుంటాం కదా? కానీ ఆ నిర్దయ.. ఆ నిర్మొహమాటం.. సామాన్య, మధ్య తరగతి ప్రజలపైనే తప్ప.. బడా బాబులకు మాత్రం కాదంటే నమ్ముతారా? నమ్మి తీరాలి. ఎందుకుంటే 17 ఏళ్ల నుంచి.. అంటే రాష్ట్ర విభజనకు ముందు నుంచీ.. హైదరాబాద్‌లోని పేరుమోసిన గీతం యూనివర్శిటీ చెల్లించాల్సిన, 'కేవలం 118 కోట్ల రూపాయల' పెండింగ్ బిల్లును, విద్యుత్ అధికారులు దయతలచి వదిలేశారు కాబట్టి! ఆశ్చర్యంగా లేదూ? అవును.. హైకోర్టు జడ్జిగారు కూడా ఇలాంటి ఆశ్చర్యమే వ్యక్తం చేశారు. ఆ ముచ్చటే ఈ ముచ్చట!

గీతం డీమ్డ్ యూనివర్సిటీ విద్యుత్ బకాయిలపై తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారులపై హైకోర్టు మండిపడింది. సామాన్యులు రూ.1000 బకాయిలు ఉంటే ముక్కు పిండి వసూలు చేసే విద్యుత్ అధికారులు రూ.వందల కోట్ల బకాయిలు ఉన్నా.. ఎందుకు వసూలు చేయలేదంటూ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది.

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీ విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని ఎస్‌పీడీసీఎల్ నోటీసులు పంపింది. 2008 నుంచి ఇప్పటి వరకు రూ.118కోట్ల వరకు బిల్లులు చెల్లించలేదంటూ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు.

ఎస్‌పీడీసీఎల్ నోటీసులను గీతం యూనివర్సిటీ హైకోర్టులో సవాల్ చేసింది. అయితే, యూనివర్సిటీ దాఖలు చేసిన జస్టిస్ నగేశ్ భీమపాక బెంచ్.. 2008 నుంచి బిల్లులు చెల్లించకపోవడంతోపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గీతం యూనివర్శిటీకి ప్రత్యేక వెసులుబాటు ఎందుకని హైకోర్టు జడ్జి నిలదీశారు. సామాన్య ప్రజలు రూ.1000 బిల్లు కట్టకపోతేనే కరెంట్ కనెక్షన్‌ను తొలగిస్తున్నారు. అలాంటిది యూనివర్సిటీకి మాత్రం ఎందుకు ప్రత్యేకంగా వెసులుబాటు కల్పించారని ప్రశ్నించారు. ఈ అంశంపై పూర్తి వివరాలు ఇవ్వాలని, సూపరింటెండెంట్ ఇంజినీర్ వ్యక్తిగతంగా హాజరుకావాలని బెంచ్ ఆదేశించింది. పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది.

# హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయండి

మొదటి పేజీ తరువాయి..

అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్ కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా తొమ్మిది కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు.

కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం,జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుండే ఆస్ట్రేలియా వెళ్లిన

# ఉగ్రవాది సాజిద్!

మొదటి పేజీ తరువాయి..

అక్రమ్ హైదరాబాద్‌లోనే బీకామ్ పూర్తి చేశాడని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. స్టూడెంట్ వీసాపై 1998 నవంబర్‌లో ఆస్ట్రేలియాకు వెళ్లాడని పేర్కొన్నారు. అక్కడే యూరప్‌లోని ఇటలీకి చెందిన వెనీరా గ్రాసోను వివాహం చేసుకున్నాడని పేర్కొన్నారు.

వారికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారని చెప్పారు. ఆస్ట్రేలియా వెళ్లిన తర్వాత 2001లో తన వీసాను పార్టనర్ వీసాగా మార్చుకున్నాడు. 2002లో రెసిడెంట్ వీసాను పొందినట్లు తెలిసింది. ఇప్పటికీ సాజిద్ ఇండియన్ పాస్‌పోర్టు కలిగి ఉన్నాడని, అతని పిల్లలు మాత్రం ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు. గడిచిన 25 ఏళ్లలో సాజిద్ ఆరుసార్లు మాత్రమే ఇండియాకు వచ్చాడని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 2017లో తండ్రి చనిపోయిన సమయంలో ఒకసారి హైదరాబాద్ వచ్చి వెళ్లాడని పేర్కొన్నారు. 2022లో హైదరాబాద్‌లోని టోలీచౌకీలో ఉన్న ఆస్తులను అమ్ముకొని వెళ్లినట్లు చెప్పారు. తెలంగాణలో సాజిద్‌పై ఎలాంటి క్రైమ్ రికార్డ్స్ లేవని వెల్లడించారు.

ఆ దేశ ఇమ్మిగ్రేషన్ బ్యూరో ప్రకారం, సాజిద్ అక్రమ్ (50) భారతీయ పాస్‌పోర్ట్ ఉపయోగించి ఫిలిప్పీన్స్‌లోకి ప్రవేశించగా, అతని కుమారుడు నవీద్ అక్రమ్ (24) ఆస్ట్రేలియన్ పాస్‌పోర్ట్‌పై ప్రయాణించాడు. ఇద్దరూ నవంబర్ 1న సిడ్నీ నుండి వచ్చి నవంబర్ 28న వెళ్లిపోయారు.

ఇమ్మిగ్రేషన్ ప్రతినిధి డానా సాండోవాల్ మాట్లాడుతూ, ఈ జంట దక్షిణ నగరమైన దావోను తమ చివరి గమ్యస్థానంగా ప్రకటించి సిడ్నీకి తిరుగు ప్రయాణ విమానాలను బుక్ చేసుకున్నారని చెప్పారు.

"సాజిద్ అక్రమ్ (50) భారతీయ పాస్‌పోర్ట్ ఉపయోగించి ప్రయాణించగా, అతని కుమారుడు నవీద్ (24) ఆస్ట్రేలియన్ పాస్‌పోర్ట్‌ను ఉపయోగించారు" అని సాండోవాల్ చెప్పారు. ఇస్లామిక్ స్టేట్-లింక్డ్ నెట్‌వర్క్‌లు ఫిలిప్పీన్స్‌లో పనిచేస్తున్నట్లు తెలిసినవే. దేశంలోని దక్షిణ ప్రాంతంలో కొంత ప్రభావాన్ని చూపాయి. ఇటీవలి సంవత్సరాలలో వాటిని దక్షిణ మిండానావో ద్వీపంలో పనిచేస్తున్న బలహీనమైన విభాగాలుగా భావిస్తున్నారు.

ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ మంగళవారం మాట్లాడుతూ, ఇద్దరు అనుమానితులు ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్ఐఎస్) భావజాలం ద్వారా ప్రభావితం అయిన్నట్లు స్పష్టం చేశారు. "ఇది ఇస్లామిక్ స్టేట్ భావజాలం ద్వారా ప్రేరేపించినట్లు కనిపిస్తుంది" అని అల్బనీస్ తెలిపారు.

"ఒక దశాబ్దానికి పైగా ఉన్న భావజాలం ఈ ద్వేష భావజాలానికి దారితీసింది మరియు ఈ సందర్భంలో, సామూహిక హత్యకు సంసిద్ధత. తొలి సూచనలు ఇస్లామిక్ స్టేట్ నుండి ప్రేరణ పొందిన ఉగ్రవాద దాడిని సూచిస్తున్నాయి, దీనిని తండ్రి, కొడుకు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి" అని ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బారెట్ ఒక వార్తా సమావేశంలో చెప్పరు.

సిడ్నీ శివారులోని రైలు స్టేషన్ల వెలుపల యువ షూటర్ ఇస్లాంను ప్రచారం చేస్తున్న వీడియోలు వెలువడ్డాయి. అతను హింస మార్గంలో ఎలా వెళ్ళాడో అధికారులు ఇప్పటికీ సమాచారం సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. "ఇవి ఒక మతంతో కాదు, ఒక ఉగ్రవాద సంస్థతో పొత్తు పెట్టుకున్న వారి చర్యలు" అని స్పష్టం చేశారు.

## నాగారం భూములపై హైకోర్టు తీర్పునే

# సమర్థించిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వెలువరించింది.

హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మల్లేష్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఆ పిటిషన్‌లో తగిన ఆధారాలు లేవని భావించిన సుప్రీంకోర్టు, విచారణకు కూడా అర్హత లేదని పేర్కొంటూ పిటిషన్‌ను పిటిషన్ స్థాయిలోనే కొట్టివేసింది. దీంతో నాగారం భూముల వివాదంలో హైకోర్టు తీర్పే తుది నిర్ణయంగా నిలిచినట్లైంది. సుప్రీంకోర్టు కూడా అదే తీర్పును సమర్థించడంతో, బిర్ల మల్లేష్‌కు ఈ కేసులో ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

## జాతీయ చింతన్‌కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆహ్వానించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

(మొదటి పేజీ తరువాయి)

రోడ్ పాలసీని ఆవిష్కరిం చామని గుర్తు చేశారు. 49వేల కి.మీ రోడ్ నెట్వర్క్ ఉన్న తెలంగాణలో ప్రతి రహదారి 4లేన్,6లేన్ రహదారులుగా మార్చే విజన్‌తో వెళ్తున్నామని లక్ష 15వేల కి.మీ రోడ్ నెట్వర్క్ లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, నేషనల్ హైవేలు పలు కారిడార్లు, మన్ననూరు - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్, NH 65 హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 8లేన్ విస్తరణ,భారత్ ఫ్యూచర్ సిటీ నుండి సౌత్ ఇండియా రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలు అమరావతి,చెన్నై,బెంగళూరు, మచిలీపట్నం పోర్టు తో పాటు నాగపూర్‌కు హై స్పీడ్ హైవే,బుల్లెట్ ట్రైన్ కారిడార్ల నిర్మాణ విజన్‌తో పనిచేస్తున్నా మని,అందుకు కేంద్ర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చర్చలు,సమన్వయం ద్వారా జటిలమైన సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నితిన్ గడ్కరీ లేఖ ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.

ఢిల్లీలో ఈ శిబిరంలో పాల్గొనేందుకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు దేశ ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయని పేర్కొంటూ, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వాన్ని మంత్రి అభినందించారు.

## సింగరేణి సిఎండిగా కృష్ణ భాస్కర్

**హైదరాబాద్,డిసెంబర్ 16 (వార్త వేదిక సూర్య):** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్‌ను నియమించారు.

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

(మొదటి పేజీ తరువాయి)

విలీనం చేసిన 27 మునిసిపాలిటీలతో పాటు, ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300 వరకు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చర్చల సమయంలో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. దారుస్సలంలో వార్డుల విభజన జరిగిందంటూ బీజేపీ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ కార్పొరేటర్లు గెజిటెడ్ పత్రాలను చింపి సభలో విసిరివేసి, మేయర్ పోడియం వైపు దూసుకెళ్లారు. దీనిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గందరగోళం మధ్య పునర్విభజనపై కార్పొరేటర్ల నుంచి వచ్చిన అభిప్రాయాలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ ప్రకటించారు. అనంతరం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సభ వాయిదా అనంతరం బీజేపీ కార్పొరేటర్లు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్ ఎంఐఎంకు అనుకూలంగా వార్డుల విభజన చేపట్టిందని, జీహెచ్‌ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భాజపా కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. డివిజన్ చోరీ జరిగిందంటూ ఆందోళన నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పులతడకగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ల పునర్విభజన గెజిట్ పత్రాలను చించేశారు. అంతకుముందు ఈ అంశంపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్‌పై తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

## ఉపాధి హామీ పథకానికి

# ఉరితాడు

(మొదటి పేజీ తరువాయి)

వారి అభిప్రాయాలు తీసుకోవాలి కదా? కాంగ్రెస్ పార్టీ నికిల్ దేయ్, అరుణ రాయ్ , హరగోపాల్, శాంతా సిన్హా లాంటి మేధావులతో చర్చించి ఉపాధి హామీ నీ తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ ద్వారా ఉపాధి దొరుకుతుంది కానీ పట్టణ ప్రాంతాల్లో ఇబ్బంది అవుతుంది ఇక్కడ కూడా ఉపాధి హామీ తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు కదా? ఇప్పుడు పట్టణ పేదరికం పోగొట్టడానికి ఉపాధి హామీ తెచ్చే బదులు ఉన్న ఉపాధి హామీ తొలగించే ప్రయతం చేస్తుంది. దాని స్ఫూర్తిని ,ఆత్మను చంపే కుట్ర చేస్తుంది.

రాష్ట్రాలకు న్యాయబద్ధంగా , చట్టబద్ధంగా రావాల్సిన నిధులు విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం తన అవసరాల కోసం వాడుకుంటుంది. సెస్ ల పేరుతో దోచుకుంటుంది.. 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు మోయాలని రాష్ట్ర ప్రభుత్వ ల మీద భారం మోపుతోంది. ఇప్పటికే జీఎస్టీ సెంట్రలైజ్ మీద రాష్ట్రాలకు స్వేచ లేకుండా పోయింది.ఫెడరల్ స్ఫూర్తిని చంపే ప్రయత్నం చేస్తుంది. దీనిని అడ్డుకుంటాం..పోరాటాలు చేస్తాం. తక్షణమే ఉపాధి హామీ బిల్లులు వెన్నక్కి తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం పేదల పొట్టలు గొట్టే ప్రయత్నం చేస్తుంది. పథకం పేరులో నుంచి గాంధీజీ పేరును తొలగించడం దుర్మార్గం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో సైతం మరింత విస్తరిస్తాం.

## ఎవడైనా అడ్డుతగిలితే

# తాట తీసి లైన్‌లో పెట్టండి

- పంచాయతీ నిధులు.. ఇందిరమ్మ ఇండ్లు మీ అబ్బ సొత్తు కాదు
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలది అధికార మదం
- సర్పంచుల నిధులు రాజ్యాంగబద్ధమైన హక్కు.. ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కాదు.
- కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడంలేదు
- ప్రజల సొమ్ములకు దర్మకర్తలు మాత్రమే
- యూరియా కోసం రైతుల ముష్టి యుద్ధాలు.. లైన్లు కనపడకుండా ఉండేందుకే 'యాప్' డ్రామా.
- సర్పంచ్‌లు కనీసం రెండేళ్లు రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేస్తారు
- అప్పుడు గ్రామాలు మరోసారి అభివృద్ధి చేసుకుందాం
- తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ సర్పంచులకు ఘన సన్మానం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను- ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరి తెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడవద్దు

సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగవద్దు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? అవి మీ అబ్బ సొత్తు కాదు.. మీ అత్త సొత్తు కాదు. రేవంత్ రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తున్నారా అని ప్రశ్నించారు.

ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుంది. ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్‌లో పెట్టండి" అని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లకే నిధులు దిక్కులేక ప్రపంచబ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచ్ లకు ఏం ఇస్తారని కెటిఅర్ ఏద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్క రూపాయికూడా గ్రామ పంచాయితీలకు ఇవ్వని కాంగ్రెస్ , ఇప్పుడు ఎలా గ్రామాలు నిధులు ఇస్తారని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడంలేదని, ప్రజల సొమ్ములకు దర్మకర్తలు మాత్రమే అని గుర్తుంచుకోవాలని కెటిఅర్ హెచ్చరించారు.

గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఐదు అంచెల పాలనలో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. "కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదు. మీ హక్కుల కోసం కొట్లాడండి, బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఇందుకోసం జిల్లాకోక ప్రత్యేక లిగల్ సెల్ ఏర్పాటుతోపాటు, స్థానికి ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణాశిభిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.



### కాంగ్రెస్ పాలనలో పల్లెలు సంక్షోభంలో.. యూరియా కోసం యుద్ధాలు

కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. "కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారు, . ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' అనే కొత్త స్కీమ్ తెచ్చారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా?" అని ఎద్దేవా చేశారు.



### ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదు

సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్ నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. రానున్న యంపిటిసి, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని కెటిఅర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే జాజాలా సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇంచార్జీ జాన్సన్ నాయక్ పాల్గొన్నారు.

## భారత్‌కు క్యాన్సర్

# వ్యాక్సిన్ ఉచితం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యాయం అవుతుంది.

రష్యా శాస్త్రవేత్తలు క్యాన్సర్ వ్యాక్సిన్ తయారీలో తుది దశకు చేరుకున్నారని, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని పుతిన్ ఇదివరకే ప్రకటించారు. అయితే, ఇప్పుడు అంతకంటే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ వ్యాక్సిన్ తయారీ పూర్తయిన వెంటనే, దాన్ని మొట్టమొదటిగా భారతదేశానికి అందిస్తామని పుతిన్ వాగ్దానం చేసినట్లు తెలుస్తోంది. కేవలం అందించడమే కాకుండా, భారతీయ ఆసుపత్రులకు ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా (Free of Cost) సరఫరా చేస్తామని చెప్పడం నిజంగా ఒక అద్భుతమైన విషయం.

భారత్ మరియు రష్యా మధ్య ఎప్పటి నుంచో బలమైన స్నేహ సంబంధాలు ఉన్నాయి. కష్టకాలంలో భారత్ కు అండగా నిలవడంలో రష్యా ఎప్పుడూ ముందుంటుంది. రక్షణ రంగంలోనే కాకుండా, ఇప్పుడు వైద్య రంగంలో కూడా భారత్ కు ఇంతటి భారీ సాయాన్ని అందించడానికి రష్యా ముందుకు రావడం ఇరు దేశాల మధ్య ఉన్న గాఢమైన మైత్రికి నిదర్శనం. ప్రధాని మోదీ మరియు పుతిన్ మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్లే ఇది సాధ్యమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా ఖరీదైనదిగా మారింది. కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆస్తులు అమ్ముకున్నా ప్రాణాలు దక్కుతాయన్న గ్యారెంటీ లేని పరిస్థితి.

ఇలాంటి సమయంలో రష్యా నుండి వస్తున్న ఈ క్యాన్సర్ వ్యాక్సిన్ కోట్లాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు వరంలా మారుతుంది. ఇది అందుబాటులోకి వస్తే, క్యాన్సర్ అనేది జలుబు, జ్వరం లాంటి సాధారణ వ్యాధిలా మారిపోయే అవకాశం ఉంది.

ఈ వ్యాక్సిన్ ద్వారా లక్షలాది మంది ప్రాణాలు కాపాడబడతాయి. ఒకవేళ రష్యా నిజంగానే ఈ వ్యాక్సిన్ ను భారత్ కు ఉచితంగా అందిస్తే, భారతీయ ఆరోగ్య రంగం ముఖచిత్రమే మారిపోతుంది. భవిష్యత్తులో క్యాన్సర్ లేని సమాజాన్ని మనం చూడవచ్చు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో, భారతీయులు రష్యా అధ్యక్షుడు పుతిన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇది త్వరగా కార్యరూపం దాల్చాలని, ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అందాలని మనసారా కోరుకుందాం.

## అటవీ భూములను ఆక్రమించిన కొండగట్టు దేవాదాయ శాఖ

### అటవీశాఖ నోటీసులు

### చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

**జగిత్యాల,డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** జగిత్యాల జిల్లాలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రస్తుతం అటవీ శాఖ, దేవాదాయ శాఖ మధ్య కీలక వివాదానికి కేంద్రంగా మారింది. అటవీ శాఖ అధికారులు ఆలయ నిర్వహణ కమిటీకి నేరుగా షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో, భక్తులలో మరియు స్థానికులలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అటవీ శాఖ అధికారులు జారీ చేసిన నోటీసులలో, ఆలయ నిర్వహణ కమిటీ 684 బ్లాక్ అటవీశాఖ పరిధిలోని దాదాపు 6 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించారని స్పష్టంగా ఆరోపించారు. ఈ ఆక్రమణ భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగాయని, ఇది అటవీ సంరక్షణ చట్టాలను ఉల్లంఘించడమేనని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ ఆరు ఎకరాల విస్తీర్ణంలోనే అన్నదాన సత్రం, వాటర్ ఎ÷-లాంట్, వాహన పూజ షెడ్, ఎగ్జిక్యూటివ్ బిల్డింగ్, సాగర్ గెస్ట్ హౌస్, పబ్లిక్ టాయిలెట్స్ వంటి ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన కట్టడాలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో అటవీ శాఖ ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ కింద నోటీసులు జారీ చేసింది. అటవీ భూమిలో నాన్-ఫారెస్ట్ పనులు చేపట్టడానికి కన్సర్వేషన్ యాక్ట్ 2ం ప్రకారం కేంద్ర అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి అని నోటీసులో స్పష్టంగా పేర్కొనబడింది. అంతేకాకుండా, ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ కన్సర్వేషన్ యాక్ట్‌లోని 3ం మరియు 3ః సెక్షన్ల కింద ఈ నోటీసులు ఇవ్వబడ్డాయి. ఈ నోటీసులకు తగిన వివరణ ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ ఆలయ అధికారులను హెచ్చరించింది. అయితే, ఇంతటి కీలకమైన అంశంపై ఎండోమెంట్, అటవీ శాఖ అధికారులు ఇద్దరూ మౌనం వహించడం, ఈ నోటీసుల గోప్యతపై పలు సందేహాలను మరియు అనుమానాలను పెంచుతోంది. శతాబ్దాల నాటి పురాతన ఆలయాన్ని ఇలా టాగంట్ చేయడంపై భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండగట్టు అంజన్న సన్నిధిపై జరిగిన ఈ చర్యను భక్తులు విశ్వాసాలపై దాడిగా అభివర్ణిస్తూ మండిపడుతున్నారు. దేవాదాయ శాఖ వర్సెస్ అటవీ శాఖ మధ్య నెలకొన్న ఈ వివాదం, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాధారి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

**మోత్కూరు, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగవారం నాడు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను బి.ఆర్.ఎస్.నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జంగ శ్రీను గజ్జి మల్లేశం , మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొనతం యాకుబ్ రెడ్డి, మోత్కూరు మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మాదే రైతుబంధు అధ్యక్షుడు కొండ సోమల్లు, డివీఎంసి సభ్యులు దాసరి తిరుమలేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ కోక బిక్షం, స్థానిక నాయకులు ధబ్బెటి శైలజ, గుంటి దేవా, కూరెళ్ళ పరమేష్, జిల్లా యువ జన సంఘం నాయకులు మొరిగాల శ్రీను చౌల్లెటి నరేష్, కూరెళ్ళ చంద్రశేఖర్ చేతరాశి వెంకన్న , బందెల శ్రీను అన్నం దాసు మత్స్యగిరి, బుర్ర వెంకన్న, కల్వల శోభన్ బాబు మొరిగాల రాజయ్య కొమ్ము సైదులు దాసరి నరేష్ చుక్క వెంకన్న సింగిల్ విండో డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, సామ పద్మా రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ పొన్నెబోయిన మత్స్యగిరి , తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అల్పాహారం...

**మోత్కూరు, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఉన్న అయ్యప్ప భక్తులకు మంగళవారం సాయంత్రం స్థానిక పూజారులు లక్ష్మణమూర్తి,సూరిబాబు శర్మ, హరిప్రసాద్ శర్మ లు వారి తల్లిదండ్రులైన కీ. శే. పారునంది విమల, వెంకటేశ్వర్లు శర్మ, సోదరుడు వెంకటరమణ శర్మ జ్ఞాపకార్థం పేరిట అల్పాహారం అందించారు.



## కోక బి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెర్వుగట్టులో భక్తులకు అన్నదానం

**మోత్కూరు, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం నాడు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చెర్వుగట్టు దేవాలయానికి వస్తున్న భక్తులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది కి భోజనం ప్యాకెట్లు అందించినట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్



కోక బిక్షం తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో నిరుపేదలకు ఎంతోమంది అండగా నిలిచిన కిషోర్ కుమార్ సేవలు నేటికీ తుంగతుర్తి ప్రజలు మర్చిపోలేదని అన్నారు కిషోర్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చెర్వుగట్టులో అన్న ప్రసాదం చేశారు.

బిక్షం నుంచి భోజనం ప్యాకెట్లు అందుకున్న భక్తులు మళ్ళీ బి.ఆర్ .ఎస్. రావాలని గాదరి కిషోర్ కుమార్ ఎమ్మెల్యేగా కావాలని శ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో కోరుకున్నట్లు బిక్షం చెప్పారు. అన్నం ప్యాకెట్లు అందుకున్న భక్తులు తనను కిషోర్ కుమార్‌లను నిండా నూరేళ్లుగా సుఖ సంతోషాలలో ఉండాలని ఆశీర్వదించినట్లు బిక్షం తెలిపారు.

## ధాన్యం దిగుమతి కొరకు ఆగ్రహించిన రైతులు

**రామన్నపేట,డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండల పరిధిలోని ఇస్కిల్ల గ్రామానికి చెందిన ఎనిమిది మంది రైతుల ధాన్యమును పిఎసిఎస్ వారు కొనుగోలు చేసి 11 రోజులు గడుస్తున్న రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోక పోవడంతో రైతులు ఆగ్రహించి రామన్నపేట మండల



కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో ధాన్యం లారీ లోడ్‌ను తీసుకువచ్చి చిట్యాల - భువనగిరి రహదారిపై అడ్డంగా పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఇరువైపులా ట్రాఫిక్ జామ్ కావడంతో, ఎస్సై మిల్లర్లతో మాట్లాడి ధాన్యం దిగుమతి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.





## మొయినాబాద్ మండల సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

**ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ చైర్మన్ యండి, అన్వర్ ఖాన్**

**ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేరరి రాజు**

**మొయినాబాద్, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం స్థానిక సంస్థల రెండో విడత నూతనంగా గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లను ఏకే గ్రూప్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం .. ఈ సందర్భంగా ఏ కే గ్రూప్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం బేగరి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొయినాబాద్ మండల పరిధిలో వివిధ గ్రామాలలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామాలు అభివృద్ధి కావాలంటే గ్రామానికి ప్రజాప్రతితులు సర్పంచ్ ఉప సర్పంచ్లు ఉండాలని గ్రామాలు అభివృద్ధి కావాలంటే సర్పంచ్ ఉండాలి



గ్రామాల్లో ప్రథమ పౌరుడు సర్పంచ్ అన్నారు అలాంటి సర్పంచ్ లను మానవతా దృక్పథంతో మర్యాదపూర్వకంగా, నాగిరెడ్డి గూడ సర్పంచ్ కిసారి పద్మ సంజీవ రెడ్డి బాకారం జాగీర్ సర్పంచ్ ఎలాగని వెంకటేష్ గౌడ్ కాసింబౌలి, సర్పంచ్ మాడి రాజేందర్ రెడ్డి వార్డ్ మెంబర్ కొంతం నాగేశ్వర్ రెడ్డి ,అంద్దా పూర్ సర్పంచ్ మద్యపాగ కృష్ణ, శ్రీరామ్ నగర, సర్పంచ్ ఏర్వల గీత మహేపాల్ కనకామామిడి,సర్పంచ్ అంతి రెడ్డి గారి శ్రీదివ్య మురళీధర్ రెడ్డి, కోల్కట సర్పంచ్ మొంద్ర రజిత రవీందర్, నక్కలపల్లి, సర్పంచ్



మంగళవారం యాదయ్య, అప్పారెడ్డి సర్పంచ్ కుప్పి పద్మ అశోక్ గౌడ్, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి మోహీన్, గోల్కొండ షకిల్ భాయ్,ఎండి నూర్ భాయ్,మాల స్వామి,మాల రాజు,చాకలి వినోద్ కుమార్,కరగోళ్ల యాద గిరి యాదవ్,సంపత్ కుమార్, కృష్ణ యాదవ్ దాసు, మంగలి శివ, ఎండి ఇబ్రహీం, ఎండి అజీమ్, అజిత్,ఎండి ఇన్యత్, రాపిక్ భాయ్, యాహియ్ భాయ్, మమ్మద్ ఎన్యోరీస్, సోయల్ ఖాన్, షాకీ తదితరులు పాల్గొన్నారు.





## బీహార్ ముఖ్యమంత్రిపై భగ్గుమన్న ముస్లిం సంఘాలు

**ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను భర్తరఫ్ చేయాలి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
బీహార్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ముస్లిం మహిళా,డాక్టర్ షమా పర్వీన్‌కు అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చే క్రమంలో మహిళా డాక్టర్ హిజాబ్ బుర్ఖా ధరించి కార్య క్రమానికి వచ్చింది..ముఖ్యమంత్రి నితీష్ బలవంతంగా ఒక మహిళా అని చూడకుండా తన చేతులతో బుర్ఖాను తొలగించడం జరిగింది. ప్రజా స్వామ్యంలో ఒకే ముఖ్య మంత్రి అయి ఉండి మహిళను అగౌరవ పరచడం చాలా, సిగ్గుచేటు అని వెంటనే ముఖ్య మంత్రి,పదవి నుండి అతడిని బర్తరఫ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద ముఖ్య మంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నితీష్ కుమార్‌పై కేసులు నమోదు చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మొదల య్యాయని ఒక మహిళను కించ పరచడం రాజ్యాంగ విరుద్ధమని మండి పడ్డారు.

వెంటనే రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ కలగ చేసుకొని ఒక మహిళను అవమానం చేసిన ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే చర్యలు తీవ్రంగా ఉంటాయని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటును వినియోగించుకోవాలి

**దుర్వినియోగం చేస్తే జైలు శిక్ష తప్పదు : కలెక్టర్ హనుమంత రావు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ పంచాయతి రాజ్ చట్టంలోని రూల్ 227 మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం లోని 1951 లోని సెక్షన్ 135 ప్రకారం అట్టి వ్యక్తులపై తీవ్ర మైన చర్యలు 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు.

కౌంటింగ్ సమయంలో కూడా కౌంటింగ్ సిబ్బంది తప్ప ఇతరులు ఎవరు బ్యాలెట్ పేపర్‌ని ముట్టరాదన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ విడతలో పోలింగ్ జరగనున్న అడ్డగూడూరు, మోత్కూరు, మోటకొండూర్, గుండాల, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలి, కాని బ్యాలెట్ పేపర్‌ని చించడం కానీ , బయటకు తీసుకువెళ్లడం లాంటి చర్యలు చేసిన వారి పై పంచాయతి రాజ్ చట్టం లోని రూల్ 227 ప్రకారం జైలు శిక్ష కు అర్హులు అవుతారని, కాబట్టి అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ తెలిపారు.

## మోత్కూరులో శ్రీ రామోజు సత్యనారాయణ చారి ఇంట్లో షాట్ సర్క్యూట్

**రేలరేగిన మంటలు.....స్థానికులు అప్రమత్తంతో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు....**

**బట్టలు, బీరువా కాలిపోయాయి : నిరుపేద కుటుంబమైన సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు వేడుకోలు**

**మోత్కూరు, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన శ్రీరామోజు సత్య నారాయణ ఇంట్లో మంగళవారం నాడు రెండు వైర్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ గుర్రై మంటలు చేలరేగడంతో స్థానికులు వెంటనే బకెట్లతో అప్రతమై నీళ్లతో ఆర్పడానికి ప్రయత్నం చేశారు. అయినప్పటికీ మంటలు వ్యాపించడంతో అక్కడే ఉన్న బోరు ద్వారా పైప్ పెట్టి మంటలను అదుపులో తీసుకొచ్చారు. ఈ అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో సత్యనారాయణ, అతని భార్య పద్మ, కుమారుడు శివ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. నిరుపేద కుటుంబ మైన సత్యనారాయణ రోజువారీగా కార్పెంటర్ వర్క్ చేస్తుండగా





ఆయన భార్య పద్మా రోజువారి కూలిగా వెళ్తుంది. కుమారుడు శివ కూల్ డ్రింక్ షాప్ పనిచేస్తున్నారు. ఈ అగ్రి ప్రమాదంలో బీరువా, బట్టలు, బియ్యం బీరువాలో ఉన్న దాచుకున్న టెన్త్ మెమోతో పాటు కొన్ని ముఖ్యమైన సర్టిఫికెట్స్ కాలిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబమైన సత్యనారాయణ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల, పట్టణ అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, నిలిగొండ మత్స్యగిరి కాంగ్రెస్ పట్టణ నాయకులు బయ్యని రాజు, గ్రంధాలయం మాజీ చైర్మన్ కోమటి మత్స్య గిరి లిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.






# గూడూరు సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాసును అభినందించిన ఎమ్మెల్యే కుంభం

## గూడూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం.

### ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** గత రెండు రోజుల క్రితం రెండో దఫా సర్పంచ్ ఎన్నికల్లో బీబీనగర్ మండలం, గూడూరు సర్పంచ్‌గా విజయం సాధించిన బింగి అలివేలు మంగ శ్రీనివాస్ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో మంగళవారం నాడు ఆయన నివాసంలో కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నూతన సర్పంచ్ వార్డ్ మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి అలివేలు మంగ శ్రీనివాసును బలపరిచిన బోయినపల్లి నరసింహారెడ్డి (సిద్ధార్థ బోర్ వెల్ యజమాని), గెలుపుకు అన్ని రకాలుగా సహకరించిన మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగళ్లెడ్డిని, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, ముష్క జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అచ్చయ్య గౌడ్, ఎం కర్ల అశోక్, వనం శ్రీశైలం గౌడ్, వనం కొండలను అభినందించారు. నూతన సర్పంచ్ పాలకవర్గం గ్రామ పెద్దల పార్టీ నాయకుల సలహాలు సూచనలు తీసుకుని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాష్ట్ర అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నందున గ్రామానికి ఏ పని కావాలన్నా తాను ఎమ్మెల్యేగా పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏ అవసరము వచ్చిన తాను అందుబాటులో ఉంటానని అన్నారు.

గ్రామ ప్రజలు ఎన్నో ఆశలతో మిమ్ములను గెలిపించినందున గ్రామానికి కావలసిన పనులన్నీ మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి ఇతర పార్టీ నాయకుల సూచనలతో పూర్తి చేసి వ్యక్తిగతంగా మీరు. పార్టీ పేరును నిలబెట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే ని కలిసిన వార్డు మెంబర్లు ఉప సర్పంచ్ జ్ఞాన సత్యనారాయణ, కుశంగుల దశరథ, బింగి రమేష్, దొనకొండ శ్రీరాములు, అంకార శ్రీనివాస్, తొడుకునూరి బాలరాజు, రాముడి కొండల్ రెడ్డి లు ఉన్నారు.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు తెలంగాణ జట్టు తరుపున

# సరస్వతి శిశు మందిర్ విద్యార్థి గంద్ర నరహరి

**కోరుట్ల, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థి గంద్ర నరహరి ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఖో ఖో విభాగంలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి తేదీ 21 నుండి ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో జరిగే జాతీయ స్థాయి క్రీడలకు వెళ్తున్న శుభ సందర్భంలో గంద్ర నరహరిని ఘనంగా సత్కరించడం జరిగింది. మంగళవారం రోజు శిశు మందిర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోరుట్ల పట్టణ మునిసిపల్ కమిషనర్ శ్రీ రవీందర్ గంద్ర నరహరిని వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించడం జరిగింది. కమిషనర్ రవీందర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన నరహరికి Rs.5116/- ప్రోత్సాహకాన్ని అందించడం జరిగింది.

మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ఇష్టంతోనే శారీరక శ్రమ చేసి ఆటల పోటీలలో జాతీయ స్థాయి వరకు వెళ్లడం అనేది ఎన్నో రోజుల కఠోర శ్రమ ఫలితం వలన మండల స్థాయి నుంచి జిల్లా వరకు అక్కడి నుండి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర రాష్ట్ర స్థాయి వరకు అక్కడినుండి జాతీయ స్థాయికి రావడం అనేది గొప్ప విజయమని తెలియజేశారు.అలాగే శిశు మందిర్ లో సంస్కృతి సాంప్రదాయాలతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి కమిటీ సభ్యులకు ఆచార్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియ జేయడం జరిగింది.



ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ శిశు మందిర్ కు సంబంధించిన విద్యార్థులు జాతీయస్థాయిలో సెలెక్ట్ కావడంపట్ల శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు కోరుట్ల పట్టణ ఖో ఖో క్లబ్ సభ్యులు నవీన్ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు గంగాధర్ లక్ష్మీనారాయణ ని అభినందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సమితి సభ్యులు చెట్ పల్లి శంకర్ ప్రబంధకారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్ ,కోశాధికారి నీలి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు కొండబత్తి అమర్నాథ్ గారు ,తాటికొండ విశాల్ , కొత్త సందీప్ ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ ఆచార్యులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా జరిగిన జిపి ఎలక్షన్

## సవాలుతో కూడుకున్న 12వ వార్డ్

**నారాయణపేట, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** కంసాన్ పల్లి గ్రామంలో జిల్లాలోని దామరగిద్ద మండలం,కంసాన్ పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన12 వ వార్డ్ అభ్యర్థి హరిజన్ మల్లప్ప సవాలుతో కూడుకున్నప్పటికీ ఘనమైన విజయం సాధించారు, మొదట సర్పంచ్ నామినేషన్ లోబరిలోకి దిగాలని అనుకున్నప్పటికీ కొంతమంది పెద్దల కోరిక మేరకు దానిని విత్ డ్రా చేసుకోవడం జరిగింది,12వ వార్డ్ మెంబర్ ఏకగ్రీవం కోసం కాలనీ పెద్దలు అందరు కలిసి మాట్లాడినప్పటికీ కొంతమంది దానిని వ్యతిరేకించడంతో నామినేషన్ వేయడం జరిగింది, తనపై పోటీకి ఇద్దరు వ్యక్తులు అంటే ఒకరు ఇండిపెండెంట్ మరొకరు కాంగ్రెస్ బలపరిచిన వ్యక్తి పోటీగా నామినేషన్ వేశారు కాబట్టి కంసాన్ పల్లి గ్రామంలోనే సవాలుతో కూడుకున్న వార్డుగా మారుమోగింది. దీనితో అభ్యర్థి హరిజన్ మల్లప్ప తన కొడుకు అశోక్ చక్రవర్తి మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం ఏం ఎన్ ఎస్ ప్రధాన కార్యదర్శి నారాయణపేట జిల్లా, తనకున్న అనుభవంతో అంటే మూఢనమ్మకాల నిర్మూలన సంఘం లో ఆర్గనైజింగ్, నాయకత్వ శిక్షణ తరగతులు మొదలైన కార్యక్రమాలలో రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న అనుభవంతో కాలనీ ప్రజలతో ప్రేమతో ఆప్యాయంగా అన్యోన్యంగా కలిసి ప్రచారం చేసి చివరిగా సవాల్ తో విజయం సాధించారు. ఈ విజయానికి కొంతమంది పెద్దలు మరియు కాలనీ యువకులు, మల్ల యోధులు బలమైన మద్దతు ఇవ్వడంతో ఈ ఘనమైన విజయం సాధించామని చెప్పారు, విజయోత్సవ సందర్భంలో భాగంగా గ్రామంలో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి మరియు భీమ్ నగర్ కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి చత్రపతి శివాజీ మహారాజ్ మరియు బాబాసాహెబ్ బాటలో నడుస్తామని ఆ మహనీయుల ఆశయాల సాధన కోసం పనిచేస్తామని తెలిపారు, అలాగే గ్రామపంచాయతీ ఎలక్షన్ ముగియడంతో గ్రామంలోని యువకులు పెద్దలు అందరూ ఎలక్షన్లలో నెలకొన్న పరిస్థితులను మనుసులో పెట్టుకోకుండా నిస్వార్థంగా సోదరా భావంతో అన్నదమ్ముల వలె ఒకరికొకరు ఎప్పటిలాగే ఉండాలని తెలిపారు, కాలనీలో ఉన్న ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి త్వరగా పరిష్కరించే విధంగా పనిచేస్తామని మరియు విద్యా, ఆరోగ్యం, గ్రామీణ ఉపాధిపై దృష్టి సారించి జ్ఞానమార్గం లో నడుస్తామని, ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మంగు శ్రీనివాస్, కాంగ్రెస్ యువ నాయకులు నూరు మహమ్మద్, కాలనీ పెద్దలు ,మాల చిన్న భీమప్ప, సూతరీ వెంకట్రాములు, పోతురాజు బాలకృష్ణ,యచ్చమ్ ఆశప్ప,చర్ల బాలప్ప, బిజెపి వెంకటేష్, మాల ఆశప్ప,సిహెచ్ కిషోర్ కుమార్, బొంబాయి హనుమంతు,మాల వెంకటప్ప, పి బాలప్ప. కాలనీ యువకులు జగదీష్,పి సాయికుమార్, శ్రీను,ఎమ్ రమేష్, వెంకటేష్ ఆర్టీసీ, యచ్చమ్ నారాయణ, బొంబాయి రాజు, వీరితోపాటు కాలనీ మహిళలు, శ్రీరామ్ ఫ్రెండ్స్ యువకులు (మల్లయోధులు) మరియు బ్లూ ఆర్మీ అసోసియేషన్ యువకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# డీలిమిటేషన్‌పై సీరియస్ యాక్షన్ తీసుకోవాలి



## ఓట్ల సంఖ్య ఆధారంగాడివిజన్ల పునర్విభజన చేయాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
జీహెచ్ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం మేయర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో వార్డుల డీలిమిటేషన్‌కు సంబంధించి అభ్యంతరాలు, సూచనలపై మంగళవారం విస్తృతంగా చర్చ జరిగింది.

ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని నర్సింగ్, మణికొండ, కోకాపేట్ అంటూ మూడు డివిజన్లుగా విభజించారని తెలిపారు. మణికొండ ప్రాంతంలో సుమారు లక్ష ఓట్లు ఉన్నప్పటికీ కేవలం రెండు డివిజన్లుగానే విభజించడం అన్యాయమని అన్నారు. పాత మైలార్దేవ్‌పల్లి పరిధిలోని గగన్‌పాడు గ్రామాన్ని రాజీవ్‌నగర్ డివిజన్‌లో చేర్చడం, అలాగే మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని ప్రేమవతిపేట్, భవాని కాలనీలను రాజేంద్రనగర్ డివిజన్‌లో కలపడం సరైన విధానం కాదని పేర్కొన్నారు..అలాగే శివరాంపల్లి ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, శంషాబాద్ మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా కాకుండా మూడు డివిజన్లుగా విభజించాలంటూ మేయర్‌ను కోరారు. నర్సింగ్ డివిజన్‌లో కేవలం 15 వేల ఓట్లు మాత్రమే ఉండగా, శంషాబాద్ కోత్వాల్‌గూడ పరిధిలో ఒక్క డివిజన్‌లోనే 40 నుంచి 50 వేల ఓట్లు ఉన్నాయని తెలిపారు..మణికొండ, అల్కాపూర్ ప్రాంతాల్లోనూ ఒక్కో డివిజన్‌లో 40 నుంచి 50 వేల ఓట్లు ఉండటం వల్ల అక్కడ కూడా అదనపు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. శివరాంపల్లి గ్రామాన్ని రెండో డివిజన్ పేరిట సులేమాన్‌నగర్ డివిజన్‌లో చేర్చడం ఆ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం అని గళమెత్తారు.

అందరికీ న్యాయం జరిగేలా సరైన ప్రణాళికతో డీలిమిటేషన్ చేపట్టాలని, ఈ అంశంపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని మేయర్‌ను మరోసారి కోరారు.




## మాజీ ఎమ్మెల్యే గాధారి కిషోర్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్

**మోత్కూరు, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ,భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ జన్మదిన సందర్భంగా మంగళవారం నాడు హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలంగాణ 108 ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తొంట భాస్కర్ తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించినట్లు భాస్కర్ చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి తనవంతుగా ఊపిరి పోసిన కిషోర్ కుమార్ నిండా నూరేళ్లుగా కలకాలం సుఖ సంతోషాలతో ఉండాలని కోరు కున్నట్లు తెలిపారు.



## పంచాయితీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో ఆర్డీవో సమీక్ష సమావేశం

**మోత్కూరు, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
ఈ నెల 17 నుంచి మూడో విడతలో జరుగనున్న పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు ఎలాంటి పొరపాట్లు చేయకుండా పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి ఆర్డీవో ఎం. కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం నాడు




మోత్కూరులోని వై.జే. ఫంక్షన్ హాల్ నిర్వహించిన రిటర్నింగ్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులతో ఎన్నికల ప్రక్రియ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు అక్కడే ఉండాలని, బ్యాలెట్ పత్రాలను 45 రోజుల వరకు భద్ర పర్చాలన్నారు. అధికారులకు నమూనా బ్యాలెట్ విధానం ఆర్డీవో రిటర్నింగ్ చూపించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవో బాలాజీ నాయక్, తహశీల్దార్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

### - డీసీపీ ఆకాంక్ష్ యాదవ్

**మోత్కూరు, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):**
ఈ నెల 17 నుంచి జరగనున్న పంచాయతీ ఎన్నికలకు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని డిసిపి ఆకాంక్ష్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం నాడు మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మోడల్ పోలింగ్ ఏర్పాట్లను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం జరుగుతున్న 10 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా చూసుకోవాలని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు ఎవరికి భయపడకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లను ఇంక్ బాటిల్, ఇతర హానికరమైన వస్తువులను తీసుకు రాకుండా పోలీసులు పకడ్బంధీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అడిషనల్ డిసిపి సి.హెచ్ లక్ష్మీనారాయణ మోత్కూరు సి.ఐ. సి వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.







# డివిజన్ల పునర్వ్యవస్థీకరణ లోపాలను సరిదిద్దాలి

**స్థానికుల కోరిక మేరకు సరిహద్దులను హేతుబద్ధీకరించాలి**

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి**

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో చేపట్టిన డివిజన్ల పునర్విభజన వల్ల రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏర్పడిన అసమతుల్య సరిహద్దుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో అధికారులను కోరారు..పునర్వ్యవస్థీకరణలో భాగంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన కీలక అంశాలను ఆయన కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో దాదాపు 80 వేల ఓట్లు ఉన్నాయని, జనాభా పరంగా ఇది మూడు డివిజన్లుగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అయితే చిన్నగా ఉన్న నార్సింగ్ మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా ఏర్పాటు చేయగా, మణికొండలో సుమారు 60 వేల జనాభా ఉన్నప్పటికీ కేవలం రెండు డివిజన్లకే పరిమితం చేయడం అన్యాయమని పేర్కొన్నారు.అలాగే రాజేంద్రనగర్‌కు ఆనుకుని ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా విభజించగా, సమాన జనాభా ఉన్న శంషాబాద్ మున్సిపాలిటీలో మాత్రం రెండు డివిజన్లను మాత్రమే ఏర్పాటు చేయడం అసమపద్ధతిగా ఉందని విమర్శించారు.ఈ అసమతుల్య డివిజన్ల వ్యవస్థను ఒకసారి సమగ్రంగా పునఃపరిశీలించి, ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుని స్థానికుల అవసరాలకు అనుగుణంగా డివిజన్లను హేతుబద్ధీకరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కౌన్సిల్ సమావేశంలో డిమాండ్ చేశారు.

# జేతురం తండా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్‌కి అభినందనలు వెల్లువ

**తుర్కపల్లి, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని జేతురం తండా నూతన సర్పంచిగా ఎన్నికైనటువంటి భూక్య సంతోష్ నాయక్ గారికి వివిధ మండలంలోని నాయకులు,





యువకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఒక యువ నాయకుడు స్వశక్తితో స్వజ్ఞానంతో ఎన్నో కష్టాలను ఎదుర్కొని జ్యోతిరంతండ గ్రామంలో 120 ఓట్ల మెజార్టీతో ప్రజలు యువ నాయకునికి పట్టం కట్టారు, భవిష్యత్తులో నేటి యువతరానికి మీరు ఆదర్శమని కొనియాడారు, ప్రజలకు మంచి చేయాలన్న సద్దేశంతో మీరు తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ ప్రజలు సంతోషిస్తున్నారు మీ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి చెందుతుందని విశ్వసించారు, ముఖ్యంగా పిల్లల విద్యపై దృష్టి పెడతారని ఆశిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, మాజీ ఎంపీటీసీ పచ్చునాయక్,జైపాల్ నాయక్,శ్రీకాంత్ నాయక్,నవీన్,రాజ్ కుమార్,శ్రీకాంత్, బొమ్మలరామారం మండలానికి చెందిన యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కొత్త బస్సు సర్వీసులు ప్రారంభం

**ఎల్ బి నగర్, డిసెంబర్16(వార్త వేదిక సూర్య):** దిల్ సుఖ్ నగర్ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల సౌకర్యాన్ని మరింత మెరుగుపరచే దిశగా ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 55 కాలనీలను కలుపుతూ దిల్ సుఖ్ నగర్ డిపో నుంచి రెండు కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కొత్త సర్వీసులు నేడు బుధవారం ఉదయం ఫస్ట్ షిఫ్ట్ నుంచే అందుబాటులోకి రానున్నాయి. 78 ఎల్, ఎల్‌బీనగర్ నుంచి హైకోర్టు వరకు, 78 బి బైరామల్‌గూడ నుంచి హైకోర్టు వరకు సర్వీసులు నడుపుతున్నారు. 78 ఎల్ రూటు బస్సు ఎల్‌బీనగర్ నుండి బయలుదేరి దుర్గామందిర్ మీదుగా సరూర్‌నగర్ పోస్ట్ ఆఫీస్, శంకేశ్వర్ బజార్, సరస్వతినగర్, సైదాబాద్ కాలనీ, జైలు, దబీర్‌పుర్, పురాణ హవేలీ, దారుషాఫా, అఫ్జల్‌గంజ్ మీదుగా హైకోర్టుకు చేరుకుంటుంది. 78బి రూటు బైరామల్‌గూడ నుంచి అవేరా హాస్పిటల్, సరూర్‌నగర్ పోస్ట్ ఆఫీస్, శంకేశ్వర్ బజార్, సరస్వతి నగర్, సైదాబాద్, జైలు, దబీర్‌పుర్ ఫ్లైఓవర్, పురాణ హవేలీ, దారుషాఫా, అఫ్జల్‌గంజ్ మీదుగా హైకోర్టు వరకు ప్రయాణిస్తుంది.

ఈ కొత్త సర్వీసుల ప్రారంభంతో దిల్ సుఖ్ నగర్ డిపో పరిధిలోని అనేక కాలనీల ప్రజలకు నగర కేంద్ర ప్రాంతాలకు ముఖ్యంగా హైకోర్టు వైపు ప్రయాణం మరింత సులభం కానుంది. ఉద్యోగులు, విద్యార్థులు, న్యాయవాదులు సహా సాధారణ ప్రయాణికులు ఈ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు.






# మూడవ విడత పోలింగ్‌కి సిద్ధం

**పర్యావరణ హిత పోలింగ్ కేంద్రాల ఏర్పాటు : జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతి ఎన్నికల్లో భాగంగా అడ్డగూడూరు,మోత్కూరు,మోటకొండూర్,గుండాల , చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో మూడవ విడత పోలింగ్‌కి పకడ్బందీగా ఏర్పాట్లు చేసాం అని జిల్లా ఎన్నికల అధికారి గారు చెప్పారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో, అడ్డగూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామంలో ఆదర్శ పోలింగ్ కేంద్రం లో ఏర్పాట్లు పరిశీలించారు. పోలింగ్ బూత్ బయట ఇపుడే గుర్తులతో కూడిన ఫారం-9 ని అతికించుకోవాలి , ఓటింగ్ కంపార్ట్మెంట్ కూడా ఏర్పాటు చేయాలి. రేపు ఉదయాన్నే 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలుపెట్టాలి అని చెప్పారు. ఈ ఆదర్శ పోలింగ్ కేంద్రాలలో మట్టి కుండలో నీళ్ళు, పోలింగ్ కేంద్రాల ముందు రంగవల్లులు, పండుగ లాంటి వాతావరణంల పచ్చని మొక్కల్తో, కొబ్బరి మట్టలు, పూలతో అలంకరణలు, అరటి ఆకులతో సెల్ఫీ పాయింట్‌లు, గ్రీన్ మ్యాట్‌లు వేసి అవగాహన కల్పించడం జరుగుతుంది అని అన్నారు

**6 మండలాల్లో ఆదర్శ పోలింగ్ కేంద్రాలు**

అడ్డగూడూరు మండలం చౌళ్ల రామారం, మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో, గుండాల మండలం పాచిల్ల గ్రామంలో, మోటకొండూర్ మండలం ముత్తిరెడ్డి గూడెం లో,చౌటుప్పల్ మండలం అరెగూడెం గ్రామంలో, నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో ఏర్పాటు చేశారు.

# వ్యాపారవేత్త ఏ.ఏ.నయీమ్ కుటుంబానికి పరామర్శించిన పాత్రికేయులు

**కుమార్తె మృతి పట్ల ప్రగాఢ దిగ్భ్రాంతి**

**మనోధైర్యం కల్పించాలని దేవుని ప్రార్థన**

**సామాజిక సేవలో ముందున్న కుటుంబానికి అండగా రిపోర్టర్లు**

**మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘీభావం**

**కోరుట్ల, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, బీడీ లీవ్ కాంట్రాక్టర్, ఎన్.ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఏ.ఏ. నయీమ్‌కి కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పరామర్శించారు.

ఈ సందర్భంగా ఇటీవలే హఠాత్తుగా మరణించిన ఏ.ఏ. నయీమ్ కుమార్తె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే ఏ.ఏ. నయీమ్ కుటుంబంలో చోటు చేసుకున్న ఈ విషాద ఘటన చాలా బాధాకరమని పేర్కొన్నారు. కుమార్తె ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గంలో స్థానం కలగాలని, అలాగే ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ నయీమ్ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వార్ సిద్ధికి, ప్రధాన కార్యదర్శి



మిర్జా ముక్రం బైగ్, సీనియర్ పాత్రికేయులు, కోరుట్ల జామే మస్జిద్ అధ్యక్షులు ఎండీ మసీద్దీన్, వాషిక్ ఉర్ రహమాన్, ఎండీ వాజీద్, ఎండీ అజర్, ఎండీ జమీల్, అదనాన్ షకీల్, ఎండీ సులేమాన్, ఎండీ బషీర్తో పాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సామాజికంగా సేవాభావంతో ముందుకు సాగుతున్న నయీమ్ కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో మీడియా మిత్రులంతా అండగా నిలవడం అభినందనీయమని పలువురు అభిప్రాయ పడ్డారు.

# గులాబీ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**రామన్నపేట, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ కూనూరు సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారుగా 300 మంది కాంగ్రెస్ శ్రేణులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ మండల నాయకులు అంతటి పద్మా రమేష్ గౌడ్ సారథ్యం వహించారు.

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో కునూరు సాయికుమార్ గౌడ్‌కి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎలక్షన్ లో మద్దతు తెలియజేయకపోవడంతో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని భారీ మెజార్టీతో సర్పంచి బరిలో విజేతగా విజయం సాధించిన సందర్భంగా చిరుమర్తి లింగయ్యకు ఇచ్చిన మాట ప్రకారం గెలుపు సాధించి భారీ జన సందోహంతో మరోసారి కండువా కప్పుకొని తన జన బలాన్ని నిరూపించుకున్నారు.

అనంతరం మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శాలువులతో సర్పంచ్ సాయికుమార్, ఉపసర్పంచ్ బై కాని ఉమా మహేష్, వార్డ్ మెంబర్స్, గోగు ప్రమిల రమేష్, మేడి ఆంజనేయులు, నేరడి మానస సురేష్, కడారి పావని పాపయ్య, వనం



అండాలు యాదగిరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, అంతటి పద్మ రమేష్ గౌడ్, బద్దుల ఉమారమేష్ యాదవ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 24 నుంచి కలెక్టరేట్ ముందు రిటైర్డ్ ఉద్యోగుల నిరాహార దీక్షలు

**2024 రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ డిమాండ్**

**నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):** రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఈనెల 24 నుంచి కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నామని ఆర్ ఇ ఏ( రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ -2024) జిల్లా నాయకుడు కొంపెల్లి బిక్షపతి అన్నారు. మంగళవారం పీఆర్ టీయూ సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 మార్చి తరువాత ఉద్యోగ విరమణ పొంది ఇప్పటికి సుమారు 20 నెలలు గడిచినా, వారికి రావలసినటువంటి పెన్షన్ బకాయిలు, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, ఫైనల్ ఎన్‌క్యాష్‌మెంట్, జీఐఎస్, టీజీఎల్ఐ, పీఆర్సీ ఏరియర్స్, సర్వీస్ కాలంలో సరెండర్ చేసిన లీవ్ డబ్బులు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి చెల్లించబడలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 63 సంవత్సరాల వయసులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు వారి ఆర్థిక, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పిల్లల వివాహాలు చేయలేక, ఇంటి లోన్ల ఈఎంఐలు సకాలంలో చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఈ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 30 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృతి చెందడం అత్యంత




దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రతినెల రూ.700 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ అందులో కనీసం ఐదు శాతం కూడా రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బకాయిలకు చెల్లించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 2024 మార్చి తరువాత ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులందరికీ రావాల్సిన పెన్షన్ బకాయిలు ఏకమొత్తంగా చెల్లించేందుకు ప్రతినెల వెయ్యి కోట్లు రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం ప్రత్యేకంగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో ముజాహిద్ అలీ ఖాన్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాటబత్తుల గణేష్, మేడిగ రఘు, వందనం వెంకటేశ్వర్లు, ఘౌస్, మోహన్ రెడ్డి, లింగయ్య, బిక్షం, కరుణాకర్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె దేవరకొండలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన డిఆర్సి కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని,పోలింగ్ సిబ్బంది సకాలంలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చేరుకొని అవసరమైన ఏర్పాట్లు ముందే చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలలో తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగ కూడదని, ముఖ్యంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దూరంగా ఏర్పాటు చేయాలని, అలాగే సరైన విధంగా వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.

పోలింగ్ బూత్‌లో ముగ్గురు కంటే మించి ఓటర్లు ఉండ కూడదని తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, లెక్కింపు పూర్తయిన తర్వాత ఎన్నికల ఫలితాలను వెంటనే ప్రకటించాల



న్నారు. పోలైన బ్యాలెట్లతో పాటు, పోల్ కానీ బ్యాలెట్లు సైతం పూర్తిగా కాపాడే బాధ్యత స్టేజ్ -2 ఆర్ఓలపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె టెండర్ ఓట్ల ప్రాముఖ్యతను, టెండర్ ఓట్ల ప్రక్రియ విధానాన్ని తెలియజేశారు. పోలింగ్ కేంద్రం లే-అవుట్ పరిశీలించిన తర్వాత అతిపెద్ద రెండవ గదిని కౌంటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏజెంట్లకు కౌంటింగ్ టేబుల్ కి మధ్యలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా కౌంటింగ్ పూర్తిచేయాలని, కౌంటింగ్ లో జాప్యం జరిగితే చీకటి పడి తప్పులు జరిగేందుకు ఆస్కారం ఉందని,అందువల్ల కౌంటింగ్ కు సాధ్యమైనన్ని ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రహరీ లేకుంటే తాత్కాలిక కంచె వేసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పోలింగ్, కౌంటింగ్ లపై సూచనలు చేశారు.

దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డిపిఓ వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఉన్నారు.ఈ సందర్భంగా ఆమె పోలింగ్ సిబ్బంది దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడడమే కాకుండా బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేయించారు. అంతకు ముందు ఆర్ డి ఓ కార్యాలయంలో 17 న జరగనున్న 3 వ విడత ఎన్నికలకు ఆయా మండలాలకు కేటాయించే జిల్లా అధికారులు,ప్రత్యేకధికారుల,ఎం పి ఓ ల నియామకంపై చర్చించారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దు

**ఎన్నికలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక**

నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

గ్రామపంచాయతీ చివరి విడత ఎన్నికలను ఆషామాషీ గా తీసుకోవద్దని, ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.

మంగళవారం ఆమె మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ దేవరకొండ ఆర్డిఓ, డిపిఓ,జెడ్ పి సీఈఓ లతో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించే విషయమై టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కొంత మంది ఆర్ ఓల నిర్లక్ష్యం కారణంగా మొదటి, రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో అక్కడక్కడ ఇబ్బందులు తలెత్తాయని ఈ విడత అలాంటి సమస్యలు రాకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనలో ఆర్ ఓ లు ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో లోపాలు కనిపిస్తే సంబంధిత ఆర్ ఓ, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీవోలు మరోసారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రం లే అవుట్‌ను పరిశీలించుకోవాల న్నారు. ఓటింగ్ జరిగే సమయంలో పోలింగ్ బూతులో ముగ్గురికి



మించి ఉండరాదని, మహిళలు, పురుషులకు వేరువేరుగా క్యూ లైన్లు ఉండాలని ,ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దగ్గరగా ఏర్పాటు చేయవద్దని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసిన పిదప మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపును ప్రారంభించాలని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 85% వెబ్ క్యాసింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్కిన వాటిలో వీడియోగ్రఫీ చేయించాలని ఆదేశించారు.కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ అవసరమైతే జాగ్రత్తగా నిర్వహించాలని, రిటర్నింగ్ అధికారులు స్టాచుటరీ, నాన్ స్టాట్యూటరీ మెటీరియల్ ను భద్రంగా తమ దగ్గరే ఉంచుకోవాలని ,ఎట్టి పరిస్థితుల్లో మెటీరియల్ బయటికి రాకూడదన్నారు. రీకౌంటింగ్ నిర్వహించే బాధ్యత పూర్తిగా ఆర్ ఓ నిర్ణయం పైన ఆధారపడి ఉంటుందని అన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఫలితాల ప్రకటనలో అనవసరంగా జాప్యం చేయవద్దని చెప్పారు. స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ మెటీరియల్ పూర్తిగా వారి కస్టడీలో ఉంచుకోవడం ఆరో బాధ్యత అని తెలిపారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ సవ్యంగా నిర్వహించేందుకు జిల్లాలోని ఇతర ఆర్డీవోలతోపాటు, స్పెషల్ అధికారులు ,జిల్లా అధికారులను సైతం ఆయా మండలాలకు నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

ఈ సందర్భంగా రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మూడవ విడత ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు చేశారు.జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,జెడ్పిసిఈఓ శ్రీనివాసరావ్ మాట్లాడారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు**

**పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు**

**సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత**

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి**

**ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అలసత్వం వహించవద్దు**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. దేవరకొండ లో



సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీపింగ్ కార్యక్రమం లో మాట్లాడుతూ..రేపు 17 వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవర కొండ, చింతపల్లి,కొండమల్లేపల్లి, డిండి, చందం పేట, గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 09 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు.

జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్‌లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.








## పెన్ పహాడ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్

నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

స్థానిక మండల కేంద్రం లో పాస్టర్ విజయ లక్ష్మి ఆంథోనీ ఆధ్వర్యంలో వారి చర్చి నందు ఘనంగా సెమీ క్రిస్మస్ నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టినారు అనంతరం కీ "శే. రెంటాల ఆంథోని 3 వ జ్ఞాపకార్థం నిర్వహించి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్,సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు పాల్గొని క్రీస్తు పుట్టిక గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి.జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రీస్టోఫర్, జిల్లా క్రైస్తవ నాయకులు రెవ. రాజు ఉటుకూరి, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ యం రూబెన్,సి. హెచ్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ప్రశాంత వాతావరణం లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా పూర్తి భద్రత కల్పించాలని సూచనలు**

**డీఐజి ఎల్.ఎస్. చౌహాన్**

నల్లగొండ , డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య):

గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రత





కల్పించాలని జోన్-VI డీఐజి ఎల్.ఎస్. చౌహాన్ అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు దేవరకొండలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి ఎన్నికల భద్రతా ఏర్పాట్ల పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు. జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజలతో సమన్వయం పెంచుతూ ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183







# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):


ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె దేవరకొండలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన డిఆర్సి కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని,పోలింగ్ సిబ్బంది సకాలంలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చేరుకొని అవసరమైన ఏర్పాట్లు ముందే చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలలో తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగ కూడదని, ముఖ్యంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దూరంగా ఏర్పాటు చేయాలని, అలాగే సరైన విధంగా వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.

పోలింగ్ బూత్‌లో ముగ్గురు కంటే మించి ఓటర్లు ఉండ కూడదని తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, లెక్కింపు పూర్తయిన తర్వాత ఎన్నికల ఫలితాలను వెంటనే ప్రకటించాల



న్నారు. పోలైన బ్యాలెట్లతో పాటు, పోల్ కానీ బ్యాలెట్లు సైతం పూర్తిగా కాపాడే బాధ్యత స్టేజ్ -2 ఆర్ఓలపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె టెండర్ ఓట్ల ప్రాముఖ్యతను, టెండర్ ఓట్ల ప్రక్రియ విధానాన్ని తెలియజేశారు. పోలింగ్ కేంద్రం లే-అవుట్ పరిశీలించిన తర్వాత అతిపెద్ద రెండవ గదిని కౌంటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏజెంట్లకు కౌంటింగ్ టేబుల్ కి మధ్యలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా కౌంటింగ్ పూర్తిచేయాలని, కౌంటింగ్ లో జాప్యం జరిగితే చీకటి పడి తప్పులు జరిగేందుకు ఆస్కారం ఉందని,అందువల్ల కౌంటింగ్ కు సాధ్యమైనన్ని ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రహరీ లేకుంటే తాత్కాలిక కంచె వేసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పోలింగ్, కౌంటింగ్ లపై సూచనలు చేశారు.

దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డిపిఓ వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ సిబ్బంది దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడడమే కాకుండా బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేయించారు. అంతకు ముందు ఆర్ డి ఓ కార్యాలయంలో 17 న జరగనున్న 3 వ విడత ఎన్నికలకు ఆయా మండలాలకు కేటాయించే జిల్లా అధికారులు,ప్రత్యేకధికారుల,ఎం పి ఓ ల నియామకంపై చర్చించారు.



# శబరిమల యాత్ర విజయవంతంగా కావడం దైవ అనుగ్రహంతోనే సాధ్యం..

### హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి

హైదరాబాద్,డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ కంటితమైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దీక్షను అయ్యప్ప స్వామికి ఇష్టమైన కన్నే స్వామిగా సుమారుగా 60 రోజులు పూర్తి చేసుకొని ప్రసిద్ధమైన గురువులతో ఇరుముడి కట్టించుకుని కేరళ రాష్ట్ర మందు ఉన్న అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పించి స్వరాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా మీడియా మిత్రులు కలిసినప్పుడు టిఎస్‌సివి అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ శబరిమల యాత్ర పూర్తి చేయడం అంటే దైవనుగ్రహంతోనే సాధ్యం దానికి తోడు గురు బలం మన గురువు అనుగ్రహం కూడా చాలా ముఖ్యమని తెలియజేశారు శబరి మల యాత్రలో భాగంగా మధురై లోని మీనాక్షి, అమ్మవారు సుందరేశ్వర స్వాములను పొలాల్లోని



సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అరుణాచలంలోని అరుణాచలేశ్వర శివుని దర్శించుకోవడం ఈ జన్మలో గత జన్మలో చేసిన పుణ్యఫలంగా భావిస్తున్నామన్నారు ఈ దీక్షా సమయంలో మరియు యాత్ర సమయంలో మా యొక్క క్షేమాన్ని కోరుకున్న ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. దీక్ష యాత్ర ముగించుకొని వచ్చిన నర్రి స్వామికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అనేకమంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు మానవతా సహృదయంతో అన్న ప్రసాద వితరణ చేపట్టాలి

### - ఎల్ఐసి చీఫ్ అడ్వైజర్ కౌటిక్ విట్టల్

హైదరాబాద్,డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

ప్రతి ఒక్కరు మానవతా సహృదయంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టాలని ఎల్ఐసి చీఫ్ అడ్వైజర్ కౌటిక్ విట్టల్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కుమారుడు పృధ్వి, మనుమడు రియాన్ష్ ఇద్దరి పుట్టినరోజు సందర్భంగా, అలాగే కౌటిక్ వాసవి కన్స్ట్రక్షన్స్ అధినేత యర్రం విజయ్ కుమార్ 61 వ పుట్టినరోజు సందర్భంగా బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ లో కౌటిక్ విట్టల్ 2000 మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా విట్టల్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి భరోసా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఎల్ ఐ సి పాలసీ చేయాలని కోరారు. నేను నా పాలసీ దారుల జన్మదినం సందర్భంగా ఈ అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టాన్నని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి



కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలువ సుజాత మాట్లాడుతూ విటల్ తన పాలసీదారుల పట్ల చూపించే నిబద్ధత సేవా తత్పరతను ఇతరులు ఆదర్శప్రాయంగా తీస్సుకోవాలాన్ని ఆమె తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం కిషోర్ గుప్తా, అడ్వొకెట్ మదుపల్లి రవి, కర్నాటి వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు**

**పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు**

**సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత**

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి**

**ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అలసత్వం వహించవద్దు**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. దేవరకొండ లో సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీఫింగ్ కార్యక్రమం లో మాట్లాడుతూ..రేపు 17 వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవర కొండ, చింతపల్లి,కొండమల్లేపల్లి, డిండి, చందం పేట, గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 09 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను





గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగిం చకోవాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్‌లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియ జేయాలని కోరారు.

ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగిం పులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.






# పెన్ పహాడ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్

నల్లగొండ, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

స్థానిక మండల కేంద్రం లో పాస్టర్ విజయ లక్ష్మి ఆంథోనీ ఆధ్వర్యంలో వారి చర్చి నందు ఘనంగా సెమీ క్రిస్మస్ నిర్వహించి కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టినారు అనంతరం కీ "శే. రెంటాల ఆంథోని 3 వ జ్ఞాపకార్ధం నిర్వహించి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్,సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు పాల్గొని క్రీస్తూ పుట్టిక గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి.జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రీస్టోఫర్, జిల్లా క్రైస్తవ నాయకులు రెవ. రాజు ఉటుకూరి, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ యం రూబెన్,సి. హెచ్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ప్రశాంత వాతావరణం లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా పూర్తి భద్రత కల్పించాలని సూచనలు**

**డీఐజి ఎల్.ఎస్. చౌహన్**

నల్లగొండ , డిసెంబర్ 16 (వార్తా వేదిక సూర్య):

గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రత





కల్పించాలని జోన్-VI డీఐజి ఎల్.ఎస్. చౌహన్ అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు దేవరకొండలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి ఎన్నికల భద్రతా ఏర్పాట్ల పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు. జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజలతో సమన్వయం పెంచుతూ ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# పదవ వార్డ్ సభ్యులుగా పంతంగి రజిని నాగవాచారి ఎన్నిక

చిట్యాల, డిసెంబర్ 16(వార్త వేదిక సూర్య):

చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామంలో పదవ వార్డ్ సభ్యులుగా పంతంగి రజిని నాగవాచారి ఎన్నికయ్యారు. నన్ను గెలిపించినందుకు వార్డ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.నేను ఎల్లపుడు వార్డ్ అభివృద్ధి కీ కృషి చేస్తానని నేను గతంలో ఏపదవిలో లేనప్పటికి ఎన్నో సి ఎం ఆర్ ఎఫ్‌లు ఎమ్మెల్యే వీరేషం చొరవ తో తెచ్చానని ఇప్పుడు ఇంకా బాధ్యతగా ముందుకు సాగుతానని రజిని నాగవచారి తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఓజి విజయంతో
# పవన్ ఖుషీ

### డైరెక్టర్ సుజిత్‌కు కారు బహుకరణ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా రోజుల తర్వాత బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత పవన్‌కి ఓజీ రూపంలో బ్లాక్ బస్టర్ రావడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం.. నటుడు పవన్ కళ్యాణ్ చిత్ర దర్శకుడు సుజిత్ కు అద్భుతమైన బహుమతిని అందించారు. 'ఓజీ' సాధించిన అద్భుత విజయానికి సంతోషించిన పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారు ని బహుమతిగా ఇచ్చారు. ప్రముఖ కార్ల కంపెనీ లాండ్ రోవర్‌కి చెందిన రేంజ్ రోవర్ లగ్జరీ కారుని సుజిత్‌కి గిఫ్ట్‌గా ఇచ్చాడు. కాగా ఈ విషయాన్ని సుజిత్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. నేను అందుకున్న బహుమతుల్లో ఇది అత్యుత్తమమైనది. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా, కృతజ్ఞతతో నిండిపోయాను. నా అత్యంత ప్రియమైన ఓజీ, కళ్యాణ్ గారి నుండి లభించిన ఈ ప్రేమ, ప్రోత్సాహం నాకు అన్నిటికంటే ముఖ్యం. చిన్ననాటి నుంచి ఆయన అభిమానిగా మొదలై ఈ ప్రత్యేక క్షణం వరకు? ఇది నిజంగా అద్భుతం. జీవితంలో ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాను'. అంటూ సుజిత్ రాసుకోచ్చాడు.

## రౌడీ జనార్ధన్‌గా వస్తోన్న
# విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు.



# బార్డర్-2 టీజర్ విడుదల

1997 నాటి ఐకానిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'బోర్డర్ 2'. ఈ సీక్వెల్‌లో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్‌జిత్ దోసాంజ్, అహన్ శెట్టి కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఈ సినిమాకు




అనురాగ్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ టీజర్‌లో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ తన పాత మేజర్ కుల్‌దీప్ సింగ్ పాత్రలో తిరిగి కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు. మీరు ఆకాశం నుంచో, భూమి నుంచో, సముద్రం నుంచో ఎక్కడి నుంచి చొరబడాలని ప్రయత్నించినా, మీకు ముందు ఒక హిందుస్తానీ సైనికుడు నిలబడి కనిపిస్తాడు. కళ్లలోకి కళ్లు పెట్టి, ధైర్యంగా నిలబడి, దమ్ముంటే రండి, ఇదిగో హిందుస్థాన్ ఇక్కడే ఉంది అంటాడు. అంటూ టీజర్‌లో సన్నీ డియోల్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది. టీజర్ చివర్లో, సన్నీ డియోల్ తన సైనికులను ఉద్దేశించి మీ నినాదం ఎక్కడిదాకా వినిపించాలి? అని అడగగా, వారు గట్టిగా లాహోర్ దాకా!' అని జవాబివ్వడం హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం కూడా 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కించినట్లు మేకర్స్ తెలిపారు.

# నా పెళ్లిపై అసత్య ప్రచారలెందుకు?

### నటి మెహరిన్ ఘాటు వ్యాఖ్యలు

తన పెళ్లి వార్తలపై అసత్య కథనాలపై నటి మెహరిన్ తీవ్రంగా స్పందించారు. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా.. అంతేగానీ తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ దిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.





## శిల్పాశెట్టి బాస్టియన్
# రెస్టారెంట్‌పై కేసు

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరులో మరో వివాదంలో చిక్కుకుంది. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. సెయింట్ మార్క్స్ రోడ్‌లో ఉన్న 'బాస్టియన్' రెస్టారెంట్ డిసెంబర్ 11న రాత్రి 1.30 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది పోలీసులు ఇచ్చిన సమయానికంటే ఎక్కువ సేపు నిర్వహించినట్లు సమాచారం. దీంతో కర్ణాటక పోలీస్ చట్టంలోని సెక్షన్ 103 కింద సుమోటో ఫిర్యాదుల ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు మేనేజర్‌లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు అయ్యాయి. 'బాస్టియన్'తో పాటు, రెసిడెన్సీ రోడ్‌లో ఉన్న 'సౌర్ బెర్రీ పబ్' పై కూడా కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా పబ్ సిబ్బందితో సహా ఎనిమిది మంది వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు.

# అమెజాన్‌లోకి రష్మిక

మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన హార్రర్ మూవీస్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా కాంబోలో దీపావళి సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ చిత్రం థామా . మ్యాడ్‌డాక్ హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో కూడా డబ్బింగ్ అయిన ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చింది. ఆ తర్వాత థామా పాపులర్ ఓటీటీ ఎలాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ఇటీవలే రెంటల్ బేసిస్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఇక ఉచితంగా చూసేయొచ్చు. థామా అమెజాన్ సబ్ స్క్రైబర్లకు ఉచితంగా అందుబాటులో ఉంది. హిందీ, తెలుగు ఆడియోతోపాటు ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ తో వీక్షించవచ్చు. ఆదిత్య సర్పోట్‌దర్ డైరెక్టర్ చేసిన ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేశ్ రావల్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సచిన్-జిగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. మలైకా అరోరా, నోరా ఫతేహి, వరుణ్ ధవన్ కామియో రోల్స్‌లో నటించారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**